# Eenadu Journalism School

**ఈ సూచనలను క్షుణ్ణంగా చదివిన తరువాతనే దరఖాస్తును పూర్తి చెయ్యండి.**

★ దరఖాస్తులోని ఖాళీలన్నింటినీ ఆంగ్ల భాషలో 'CAPITAL LETTERS' తో నింపాలి.

★ పదానికి పదానికి మధ్య ఖాళీ వదలాలి.

★ మీ విద్యార్హతల ధృవీకరణ పత్రాల నకళ్లను మేం కోరినప్పుడు మాత్రమే సమర్పించాలి.

1. మొదటి వరుసలో ఇంటి పేరును మాత్రమే రాయాలి. రెండో వరుసలో **'NAME'** కి ఎదురుగా పేరును రాయాలి. పేరులో ఒకటి కన్నా ఎక్కువ పదాలుంటే ఒక్కో పదానికీ మధ్య ఖాళీని వదలండి. ఒకవేళ పేరు మరీ పొడుగ్గా ఉంటే మొదటి భాగాలను పొడి అక్షరాల్లో రాయండి. ఉదాహరణకు మీ పేరు వీరవెంకట సత్యసాయి మోహన కృష్ణ వరప్రసాద్ అయితే V V S S M K VARA PRASAD అని రాయవచ్చు.
2. ఈ వరుసలో మీ తండ్రి లేదా భర్త లేదా సంరక్షకుని పేరు రాయండి.
3. **'POSTAL ADDRESS'** ఎదురుగా మీ పూర్తి చిరునామా రాయండి. ఇక్కడ మళ్లీ మీ పేరు రాయనవసరం లేదు. పిన్‌కోడ్, ఈమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్‌లను వాటికి ఎదురుగా ఉన్న ఖాళీల్లో నింపాలి.
4. మీరు రామోజీ గ్రూపులో న్యూస్/ఫొటో కంట్రిబ్యూటర్‌గా పనిచేస్తుంటే News/Photo Contributorను, ఉద్యోగి అయితే Employeeను, ఇప్పటివరకూ ఎలాంటి అనుబంధం లేకుంటే Not Applicableను ఎన్నుకోండి.
5. మీ పుట్టిన తేదీ, నెల, సంవత్సరం వివరాలు తెలియజేయాలి.
6. పురుషులైతే Maleను, స్త్రీ అయితే Femaleను ఎంచుకోవాలి.
7. మీరు వివాహితులైతే Marriedను, అవివాహితులైతే Unmarriedను గుర్తించండి.

8a. మీ విద్యార్హత ఇంటర్/డిగ్రీ/పీజీ ఇక్కడ గుర్తించాలి.

8b. మీరు సాధించిన మార్కుల శాతాన్ని రాయాలి.

8c. ఫొటోగ్రఫీలో మీకున్న విద్యార్హతను ఇక్కడ గుర్తించండి. ఫొటోగ్రఫీలో మీకు ఎలాంటి గత అనుభవం, విద్యార్హత లేకపోతే Not Applicableను ఎంచుకోండి.

9. మీ కుటుంబ వార్షికాదాయం ఏ కేటగిరీలో ఉందో పేర్కొనండి.
10. మీకు అనుకూలంగా ఉండే 3 పరీక్ష కేంద్రాల ప్రాధాన్యక్రమాన్ని ఎంచుకోవాలి. ఉదాహరణకు అనంతపురంలో పరీక్ష రాయడం మీకు అత్యంత అనువుగా ఉంటుందనుకుంటే Choice 1కు ఎదురుగా Anantapuramను ఎంచుకోవాలి. కర్నూలు, కడపల్లో రాయడానికి మీరు రెండో, మూడో ప్రాధాన్యం ఇస్తే Choice 2, Choice 3 లకు ఎదురుగా Kurnool, Kadapaలను ఎంచుకోవాలి.
11. దరఖాస్తు రుసుము రూ. 200/- లను ఆన్‌లైన్ ద్వారానే చెల్లించాలి. వేరే రూపంలో స్వీకరించబడవు.

    ★ దరఖాస్తు సమర్పిస్తున్న వారు తమ పాస్‌పోర్ట్ సైజు ఫొటోను **'JPEG'** ఫార్మాట్‌లో దరఖాస్తుకు అటాచ్ చేయాలి. ఫొటో సైజు **100kb**కి మించకూడదు.

    ★ I agree to pay the Exam Fee Rs. 200 బాక్స్‌లో ✓ చేయండి. అన్ని వివరాలూ నింపిన తరువాత ఓసారి సరిచూసుకుని **Apply** చేయండి. దరఖాస్తు ముద్రిత ప్రతి నకలుని అభ్యర్థులు తమ వద్ద కూడా ఉంచుకోవాలి.

★ ★ ★